క్లుప్తంగా

నేడు బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

జనగామ: జిల్లాలో బీఆర్ఎస్ 23వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని యశ్వంతాపూర్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఉదయం 7 గంటలకు పార్టీ జెండా ఎగురవేయడం జరుగుతుందన్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అనుబంధ సంఘాలు, హాజరుకావాలని పిలుపునిచ్చారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ



లింగాలఘణపురం : మండల కేంద్రంలోని వీరన్నగుట్ట వద్ద వీరభద్రస్వామి ఆలయ నిర్మాణానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం భూమిపూజ చేశారు. వేదపండితులు ఉమానాథశర్మ వేదమంత్రోచ్చరణలతో ఆలయ కమిటీ చైర్మన్ బంద్రు సత్తయ్య ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఏదునూరి వీరయ్య, కేమిడి వెంకటేష్, లక్ష్మీనారాయణ, నాగరాజు, భీములు, వీరస్వామి, బండ వీరస్వామి, సలేంద్ర బాబు, నీలం నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

చిల్పూరు: మండలంలోని పల్లగుట్టలో శనివారం మెడికేర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం, రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు సెనెర్జియా గ్రూప్ (ఎన్‌జీఓ) నిర్వాహకులు జీడి జాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఆవరణలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు శిబిరం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే యువత రక్తదానం చేసి మరొకరికి ప్రాణదాతలుగా నిలవాలని కోరారు.

నివాళి

జనగామ రూరల్: వారణాసి జిల్లా చాబీపూర్‌లో పత్రిక పంపిణీదారులు శుక్రవారం రోడ్డు ప్రమాదంలో కారు ఢీకొని ముగ్గురు మృతి చెందగా వారికి శుక్రవారం సంఘం పట్టణ అధ్యక్షుడు తాడూరి సంతోష్ మౌనం పాటించి నివాళులర్పించారు. పలువురు పత్రిక పంపిణీదారులు పాల్గొనగా మృతుల కుటుంబాలకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

పరామర్శ



స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తాటికొండకు చెందిన మాజీ సర్పంచ్ నోముల మల్లారెడ్డి భార్య నిర్మలాదేవి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటం వద్ద పూలమల వేసి నివాళులర్పించారు. ఆమె మృతిపట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అక్కినపెల్లి బాలరాజు, జయపాల్‌నాయక్, పిడుగు రవి, పార్టీ సాంస్కృతిక విభాగం మండల అధ్యక్షుడు బూరుగు రవి ఉన్నారు.

సిబ్బందికి ప్రమాద బీమా



రఘునాథపల్లి: మండలంలోని మాదారం గ్రామపంచాయతీ కార్యాలయంలో పని చేస్తున్న సిబ్బందికి పంచాయతీ కార్యదర్శి నర్మద ప్రమాద బీమా పాలసీలను చేయించారు. శుక్రవారం కార్యాలయంలో పోస్టాఫీస్ సిబ్బంది సందీప్‌కుమార్ ఆధ్వర్యంలో జీపీ సిబ్బంది ఉమ్మగోని రాజేష్, గజ్జల భిక్షపతి, అరూరి యాదగిరి, సఫాయిలకు ఒక్కొక్కరి పేర రూ. 755లతో రూ. 15 లక్షల బీమా చేయించి వారికి పత్రాలను అందజేశారు. కార్మికుల సంక్షేమం కోసం పాటుపడిన కార్యదర్శి నర్మదకు ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు రాజేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు.

నేటి జనజాతర సదస్సును జయప్రదం చేయాలి

రఘునాథపల్లి: జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించే పూలే, అంబేద్కర్ జనజాతర సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ రజకవృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మైలారం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాల నుంచి రజకులు, వృత్తిదారులు, సంఘం నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఆధ్యాత్మికతతో శాంతి సమాజం

● మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

దేవరుప్పుల : గ్రామీణ ప్రాంత ఆధ్యాత్మికత సంస్కృతి సంప్రదాయ ఉత్సవాలతో శాంతి సమాజం తయారవుతుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంభమల్లికార్జునస్వామి ఆలయంలో ధ్వజస్తంభం పునఃప్రతిష్ఠాపన, చిన్నమడూరులో శ్రీ కంఠమహేశ్వరస్వామి ఉత్సవాల్లో ఆయన పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ ఆయా సామాజిక వర్గాల ఇలవేల్పు దేవతమూర్తులతో పాటు దుర్గమాత ఉత్సవాలు, శివపార్వతులు, శ్రీ సీతారాముల కల్యాణోత్సవాలతో పూర్వపు శోభ సంతరించుకుంటుందన్నారు. కేసీఆర్ హయాంలో పురాతన ఆలయాలను పునరుద్ధరించిన ఘనత చరిత్రలో నిలచిపోతుందన్నారు. కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి జిల్లా నాయకుడు పల్ల సుందర్‌రామిరెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు దయాకర్, రవి, మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు సోమన్న, ఈదునూరి నర్సింహ్మారెడ్డి, వంగ అర్జున్, జోగేశ్వర్, ఎల సోమసుందర్, పూజారి పెద్దాపురం వెంకటేశ్వరశర్మ,బుక్కా రామయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠాపనలో మొక్కులు చెల్లించుకుంటున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

పాలకుర్తిని అగ్రస్థానంలో నిలపాలి

● ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి

కొడకండ్ల : వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య విజయం ఖాయమని, మన అభ్యర్థికి వచ్చే మెజార్టీ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల కంటే పాలకుర్తి నుంచి భారీ మెజార్టీని అందించి అగ్రస్థానంలో నిలపాలని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు సురేష్‌నాయక్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మెజారిటీ కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ,రాజేష్‌నాయక్, ప్రసాద్‌రెడ్డి, వెంగల్‌రావు,రమేష్,యాకేష్‌యాదవ్, రంగయ్య, అంజయ్య, వీర్యానాయక్, మల్లేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



పార్టీ నాయకులతో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

మూడోసారి బీజేపీ రావడం ఖాయం

జఫర్‌గఢ్ : కేంద్రంలో ముచ్చటగా మూడోసారి బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాదాసి వెంకటేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో పార్టీ ముఖ్యనాయకులతో ప్రత్యేక సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ కడియం శ్రీహరి తాను నమ్ముకున్న నాయకులకు వెన్నుపోటు పొడిచి కూతురు కోసం కాంగ్రెస్‌లో చేరి మొదటి నుంచి కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్న నాయకులకు అన్యాయం చేశారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాదెపాక అయోధ్య, మండల నాయకులు జయశంకర్, రాజ్‌కుమార్, రాజు, మదన్, పవన్‌యాదవ్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

బీజేపీ గెలుపుతోనే దేశప్రగతి

నర్మెట: బీజేపీ గెలుపుతోనే దేశప్రగతి సాధ్యమని బీజేవైఎం మండల అధ్యక్షుడు బొల్లం అవినాష్ అన్నారు. మండలంలోని వెల్దండలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం, డోర్‌స్టిక్కర్ల పంపిణీ నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు వడ్డేపల్లి కిరణ్, కల్యాణం రాజు, దామెర నవీన్, చిరంజీవి, టింకు, ప్రవీణ్, పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జఫర్‌గఢ్ : మాట్లాడుతున్న మాదాసి వెంకటేష్

బాలయేసు పూర్వ విద్యార్థుల ప్రభంజనం

దేవరుప్పుల : మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లిష్ మీడియం పూర్వవిద్యార్థులు ఇంటర్ పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ మార్కులతో ప్రభంజనం సృష్టించారని పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు తెలిపారు. 2022–23 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన డి.శ్రీహిత బీపీసీలో 437, ఎంపీసీలో ఎస్.రోహిత్, జె.శ్రీకాంత్, బి.హర్షిత్, పి.శివగణేష్, ఎ.దుర్గప్రసాద్ 466, జి నిఖిత్, కడారి అక్షిత, బి.ఆరాధ్యలక్కీ 459, బి.మిథున్ 458, దినేష్ 455, కల్వల అక్షిత 453, హెచ్‌ఈసీలో బి.చర్మిత 446, అలాగే 2021–22 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఇంటర్ సెకండియర్ ఫలితాల్లో ఎంపీసీలో సిహెచ్.వర్షిణి 984, ఎస్ అఖిల, వి.నందిని 980, ఎం.స్పందన 973, సిహెచ్.గౌతమి 971, ఎస్.అక్షయ 962, డి.అనూష 949, డి.ఉదయశ్రీ 936, జె. హిందు 934, జె ప్రత్యూష 933 మార్కులు సాధించడంపై అభినందనలు తెలిపారు.

పిల్లల అభ్యున్నతికి అంగన్‌వాడీ తొలిమెట్టు



కొడకండ్ల: సర్టిఫికెట్లు అందుకున్న పిల్లలతో ఎంపీడీఓ, అంగన్‌వాడీ టీచర్లు



పాలకుర్తి: సంబురాల్లో పాల్గొన్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్, తదితరులు

కొడకండ్ల : పిల్లల అభ్యున్నతికి అంగన్‌వాడీ కేంద్రాలు తొలిమెట్టుగా నిలుస్తాయని ఎంపీడీఓ నాగేశ్వాద్రిసూరి అన్నారు. శుక్రవారం ఏడునూతుల అంగన్‌వాడీ కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసుకున్న పిల్లలకు సర్టిఫికెట్లను ఆయన పంపిణీ చేశారు. ప్రాథమిక విద్య పూర్తి చేసుకున్న వారందరినీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ పేరం వర్షిణి, సూపర్‌వైజర్ సరళ, కార్యదర్శి ఉపేందర్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్నాం

పాలకుర్తి: ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తున్నామని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మల్లేశ్వరి అన్నారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా మండలంలోని శాతపురం గ్రామపంచాయతిలో వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మల్లేశ్వరి మాట్లాడుతూ జన్మించిన ప్రతి బిడ్డకు 6 సంవత్సరాల వయస్సు వరకు కీలక దశలో ప్రేరణ అనుభవాలు వారి భవిష్యత్‌కు సంపూర్ణ అభివృద్ధికి వ్యక్తిత్వ వికాసానికి పునాది వేస్తుంది ఆటా, పాటా ఏర్పాటు చేయాల్సి ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సునంద, ఆశ కార్యకర్తలు కె.మంజుల, పి.సుమలత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఏటీఎంలో పోయిన డబ్బులు అప్పగింత



నగదు అందజేస్తున్న పోలీసులు

జనగామ రూరల్: మండలంలోని పెంబర్తికి చెందిన చిన్నబోయిన రేఖరాజు శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలోని ఎస్‌బీఐ ఏటీఎంలో రూ.50 వేలు డిపాజిట్ చేశారు. కాగా రూ.20 వేలు డిపాజిట్ అయి రూ.30 వేలు వెనక్కి తిరిగి రాగా అక్కడ నుంచి వెళ్లిపోయారు. కొద్ది సేపటికి మెసేజ్ ఫెయిల్డ్ రాగా బాధితుడు వెంటనే ఏటీఎం దగ్గరకు వెళ్లి చూడగా డబ్బులు లేవు. వెంటనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వెంటనే సీఐ క్రైమ్ సిబ్బందిని ఆదేశించగా కానిస్టేబుల్ కరుణాకర్ సీసీ కెమరాను పరిశీలించారు. ఏటీఎంలో డిపాజిట్ చేసిన డబ్బులు బయటికి రాగా కొంతసేపటి క్రితం ఒక వ్యక్తి ఏటీఎంకు రాగా అందులో డబ్బు ఉన్న విషయం గమనించిన అతను అక్కడే అర్థగంట సేపు ఉన్నాడు. ఎవరూ రాకపోవడంతో గదును సీఐ రఘుపతిరెడ్డికి అందజేయగా బాధితులకు తిరిగి అందజేశారు.

పుస్తెమట్టెలు అందజేత



బచ్చన్నపేట : మండలంలోని కట్కూర్‌కు చెందిన మానుకోట మణెమ్మ-యాదగిరి దంపతుల కూతురు కావ్య వివాహానికి వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్‌కుమార్ పుస్తెమట్టెలను శుక్రవారం అందించారు. అలాగే కొన్నె గ్రామంలో పిట్టల ఇస్తారి-శ్యామల, గొల్లపల్లి రాజమణి-బాలయ్య దంపతుల కూతుర్ల వివాహాలకు సామాజిక సేవాకర్త కోడూరి శివకుమార్ గౌడ్ పుస్తెమట్టెలను అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్‌చైర్మన్ నూకల భాస్కర్‌రెడ్డి, పల్లపు మురళి, నిడిగొండ శ్రీనివాస్, హన్మంతారెడ్డి, ఆంజనేయులు, భద్రయ్య, కమలాకర్, భిక్షపతి, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

శక్తివంతంగా ఎదుగుతున్న కాంగ్రెస్

బచ్చన్నపేట : కాంగ్రెస్ పార్టీ మరింత శక్తివంతంగా ఎదుగుతుందని పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని స్థానాలను కైవసం చేసుకోవడం ఖాయమని జనగామ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మల్లవరం అరవింద్ రెడ్డి అన్నారు. శుక్రవారం డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో కేసిరెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ బద్దిపడిగె గోపాల్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ చొప్పరి రాజులతో పాటు పలువురు కాంగ్రెస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అరవింద్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, దేవస్థాన చైర్మన్ గాలి కృష్ణ, నాయకులు బాల్నె రమేష్, బోదాసు రవి, మాశ్ల రాములు, బండారి మహేష్, చేర్యాల భాస్కర్, నర్సింహులు, దయ్యాల మహేష్, రాజమౌళి, తిరుపతి, యా కూబ్, మేకల రాజు పలువురు పాల్గొన్నారు.



డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి సమక్షంలో చేరిన కేసిరెడ్డిపల్లి నాయకులు

మే డేను పండుగలా జరుపుకోవాలి

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రపంచ కార్మిక దినోత్సవమైన మే డేను భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామగ్రామాన పండుగ వాతావరణంలో నిర్వహించుకోవాలని బీఎస్‌ఆర్‌కేఎస్ రాష్ట్ర కోశాధికారి తాటికొండ మధు అన్నారు. ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని బీఎస్‌ఆర్‌కేఎస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఎస్‌ఆర్‌కేఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కామల్ల అయిలయ్య ఆదేశాల మేరకు కార్మికులు మే1న వేడుకలను నిర్వహించాలన్నారు. ఎందరో కార్మికులు అలుపెరుగని పోరాటాలు చేసి ప్రాణత్యాగాలతో కార్మికుల హక్కులను సాధించుకున్న మేడేను పురస్కరించుకుని గ్రామగ్రామాన బీఎస్‌ఆర్‌కేఎస్ ఆధ్వర్యంలో జెండాలు ఎగురవేయాలన్నారు. ఘన్‌పూర్‌లో డివిజన్‌స్థాయి వేడుకలు నిర్వహిస్తున్నామని, ముందుగా స్థానిక బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం నుంచి బీఎస్‌ఆర్‌కేఎస్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల అనీల్, ప్రచార కార్యదర్శి చింత శ్రీనివాస్, ఘన్‌పూర్ పట్టణ ఉపాధ్యక్షుడు గోనెల రాజు, రాజ్‌కుమార్, తాటికొండ లింగయ్య, రాజు, లక్ష్మయ్య, చింత జోజి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఎస్‌ఆర్‌కేఎస్ కోశాధికారి మధు

సంక్షిప్త సమాచారం

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

నర్మెట: ప్రతి ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, మన ఓటు దేశప్రగతిని నిర్ణయిస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునితాదేవి అన్నారు. మండలకేంద్రం గ్రామపంచాయతీ సమావేశ మందిరంలో శుక్రవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. పోలింగ్ బూత్‌లకు వచ్చే వయోవృద్ధులకు, దివ్యాంగులకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లను కల్పిస్తుందని తెలిపారు.

'ఉపాధి' పనులకు ఉదయమే వెళ్లాలి

బచ్చన్నపేట : జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పనులకు వెళ్లే కూలీలు ఉదయం పూటనే వెళ్లి త్వరగా ఇంటికి రావాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని పడమటికేశ్వాపూర్‌లో పర్యటించి ఈజీఎస్ పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఎండ ముదురకే ముందే పనులను కొలతల ప్రకారం చేసుకొని ఇంటికి త్వరగా రావాలని సూచించారు. మస్టర్లలో ఏ రోజు హాజరు అదే రోజు తప్పకుండా వేసుకుంటూ పరిశీలించాలని అన్నారు.

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలి

చిల్పూరు: వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్ గెలుపుకోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలని క్లస్టర్–4 ఇన్‌చార్జ్ మాలోతు రమేష్ నాయక్ అన్నారు. మండలంలోని కృష్ణాజీగూడెంలో శుక్రవారం పార్టీ బూత్ కమిటీల సమావేశం గ్రామ శాఖ అధ్యక్షుడు మచ్చ మల్లేషం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ఎంపీ అభ్యర్థి గెలుపుకోసం కృషి చేయాలని కోరారు.

కావ్య గెలుపునకు కృషి చేయాలి



చిల్పూరు: గ్రామాలు మరింత అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపునకు కృషిచేయాలని క్లస్టర్–4 ఇన్‌చార్జ్, చిల్పూరు ఆలయ శాశ్వత అభివృద్ధి దాత పొట్లపల్లి శ్రీధర్‌రావు కార్యకర్తలను కోరారు. మండలంలోని పల్లగుట్టలో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిన కార్యకర్తలకు ఆయన కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గుర్రం యాదగిరి, షఫీ, రత్నాకర్‌రెడ్డి, సుధాకర్, అశోక్‌పాల్ తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న పూజలు

బచ్చన్నపేట : మండలంలోని కేసిరెడ్డిపల్లిలో నూతనంగా నిర్మించిన బీరప్ప, కామరాతి ఆలయంలో పూజలు కొనసాగుతున్నాయి. శుక్రవారం వేదపండితులు పలురకాల పూజలు నిర్వహించి అందరి చేతులలో కొబ్బరి కాయలను కర్రతో కొట్టి ముగిసినట్లు తెలిపారు. పూర్ణాహుతి పూజలతో మంగళనీరాజనం ఇచ్చి శాంతిమంత్రాలను జపించారు. అనంతరం కురుమ కులస్తులు మంద పోచమ్మ పండుగను నిర్వహించారు. గొర్రెల మందల వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించి కులస్తులు అందరూ సామూహికంగా భోజనాలు చేశారు. శనివారం నుంచి వారం పాటు పలు రకాల కార్యక్రమాలు రోజుకు ఒకటి చొప్పున నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

ఘనంగా విగ్రహ ప్రాణప్రతిష్ఠ



తరిగొప్పుల: మండలంలోని నర్సాపూర్‌లో ముదిరాజ్‌ల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపనను కులస్తులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బ్రాహ్మణుల మంత్రోచ్చరణల మధ్య అమ్మవారి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ చేశారు. అంతకుముందు అమ్మవారిని గ్రామం నుంచి ఆలయం వరకు భజనలు, వేద మంత్రోచ్చరణలతో ఊరేగించి గణపతి హోమం, మంత్రపుష్పం, కుంకుమార్చన, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో బాషబోయిన వెంకటయ్య, మేడల వెంకటయ్య, తుపాకుల సత్తయ్య, తుపాకుల సంపత్, తరాల సమ్మయ్య, తుపాకుల శ్రీనివాస్, కావటి రాజు తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

వేర్వేరు ప్రమాదాల్లో నలుగురి మృతి

నర్మెట/జనగామ రూరల్ : జనగామ జిల్లాలో జరిగిన వేర్వేరు ప్రమాదంలో నలుగురు మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వీరిలో నర్మెట మండలంలో ఇద్దరు, జనగామ మండలంలో ఇద్దరు దుర్మరణం చెందారు.



మైసయ్య (ఫైల్)

వివరాలు ఇలా ఉన్నాయి.. నర్మెట మండలంలోని మచ్చుపహాడ్‌కు చెందిన కొంపెల్లి మైసయ్య (70) శుక్రవారం ఉదయం మచ్చుపహాడ్ నుంచి సూర్య బండా తండా వైపు రోడ్డు ప్రక్కన మార్నింగ్ వాక్ చేస్తూ వెళ్తున్నాడు. ఈ క్రమంలో తండావైపు నుంచి ఎదురుగా వస్తున్న మహీంద్రా మాక్సిమో వాహనం ఢీకొనడంతో తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని కుమారుడు రాజేష్ ఫిర్యాదు మేరకు వాహనాన్ని స్వాధీనపరచుకుని, డ్రైవర్ కొత్తకుమార్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.



కుమార్ (ఫైల్)

మండలకేంద్రానికి చెందిన ఎనుగుల కుమార్ (45) శుక్రవారం ద్విచక్రవాహనంపై స్వంత పనుల నిమిత్తం జనగామ వెళ్లి తిరిగి వస్తుండగా అదుపుతప్పిన బైక్ రోడ్డు పక్కన ఉన చెట్టుకు ఢీకొనడంతో తలకు తీవ్రగాయమై స్పృహ కోల్పోయాడు. గమనించిన వాహనదారులు 108కు సమాచారం అందించి జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. కాగా వైద్యుల సూచనలతో మెరుగైన చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు క్షతగాత్రున్ని ఘట్‌కేసర్ నీలిమా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. కుమార్ ఇప్పలగడ్డలో గ్రామపంచాయతీలో ఎంపీడబ్ల్యూఎస్‌గా పనిచేస్తున్నాడు. మృతునికి భార్య ఎలేంద్ర, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.



శ్రీనివాస్ (ఫైల్)

మరో ఘటనలో జనగామ బ్రిడ్జిపై ద్విచక్ర వాహనంపై నుంచి కింద పడి హోంగార్డు వారాల శ్రీనివాస్ (35) మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. పోలీస్‌స్టేషన్‌లో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న హోంగార్డు పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తన బంధువులను చూసి వస్తూ తిరుగు ప్రయాణంలో జనగామలోని నెహ్రు పార్క్ ఉన్న బ్రిడ్జిపై అర్ధరాత్రి బైక్‌పై వెళ్తుండగా పూలకుండిని ఢీకొట్టడంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అనంతరం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడికి భార్య రాజేశ్వరీ, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడిని సీఐ రఘుపతిరెడ్డి, ఎస్సై.ఎం.భరత్, సృజన్ పరామర్శించారు.

మరో ఘటనలో పట్టాలు దాటుతుండగా ఎదురుగా వస్తున్న గుర్తుతెలియని రైలు ఢీకొట్టిన ఘటనలో యువకుడు మృతి చెందిన ఘటన శుక్రవారం జనగామ రైల్వేస్టేషన్‌లో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం...వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం దౌలత్‌నగర్‌కు చెందిన దద్దు రాజు (27) కొమురవెల్లి దేవస్థానంకు వెళ్లివస్తుండగా జనగామ రైల్వేట్రాక్ దాటుతుండగా గుర్తుతెలియని రైలు ఢీకొట్టడంతో మృతి చెందాడు. వెంటనే మృతుడిని ఏరియా ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మృత దేహాన్ని పోస్టుమార్టం చేసి అప్పగించారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

రఘునాథపల్లి : మండల కేంద్రంలోని శివారు కాండ్ల వాగు నుంచి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేష్ తెలిపారు. ఉదయం వాగు నుంచి ఇసుకను తరలిస్తున్నట్లు పక్కా సమాచారం మేరకు దాడులు నిర్వహించి సురా సుమన్, దండ్ల ఐలయ్యపై కేసు నమోదు చేసి ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

పాము కాటుకు గురైన రైతు

పాలకుర్తి : మండలంలోని శాతపురం గ్రామ పరిధిలోని వ్యవసాయ భూమిలో రైతు, కాంగ్రెస్ నాయకుడు లోనే శ్రీనివాస్‌కు పాము కాటుకు గురయ్యాడు. శుక్రవారం ఆయనను పాలకుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స నిర్వహించారు. శ్రీనివాస్‌ను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, రాష్ట్ర ఈబీసీ కార్యదర్శి పులి గణేష్, కొడకండ్ల మార్కెట్ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ సర్పంచ్ పసులాది వెంకటేష్‌లు పరామర్శించారు.

గుర్తు తెలియని జంతువు దాడిలో లేగదూడ మృతి

చిల్పూరు: మండలంలోని వంగాలపల్లిలోని నూనె యాదగిరికి చెందిన లేగదూడపై శుక్రవారం తెలవారుజామున గుర్తుతెలియని జంతువు దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందింది. రోజు మాదిరిగానే వ్యవసాయ బావి వద్ద ఉన్న పశువుల కొట్టంలో గురువారం రాత్రి పాలుపితికి దూడను కట్టివేసి ఇంటికి వెళ్లాడు. ఉదయం పశువుల కొట్టం వద్దకు వచ్చి దూడ పడుకుందని లేపే ప్రయత్నం చేయగా మృతి చెంది కనిపించింది. కాగా హైనా దాడి చేసి ఉండవచ్చని రైతులు తెలిపారు.

అధికారులు అంకితభావంతో పనిచేయాలి



రఘునాథపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

రఘునాథపల్లి : అధికారులు అంకితభావంతో పని చేసినప్పుడే ప్రజలకు న్యాయం జరుగుతుందని ఎంపీపీ మేకల వరలక్ష్మి అన్నారు. మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించగా నామమాత్రంగా సాగింది. ఉదయం 11 గంటలకు మొదలు కావాల్సిన సభ 12.30 ప్రారంభమైంది. సభకు సంబంధిత అధికారులు హాజరు కాలేదు. ఎంపీటీసీలు హాజరైనా ఎలాంటి తీర్మాణాలు లేకుండానే సభ ముగించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ యుగేందర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మండల సభ వాయిదా

స్టేషన్‌ఘన్‌పూర్ : పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో మండల సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. మండల పరిషత్ నిబంధనల మేరకు గత మండల సభ నిర్వహించి మూడు నెలలు పూర్తయినందున శుక్రవారం మండల సభ నిర్వహణకు షెడ్యూల్ నిర్ణయించారు. ఈ మేరకు మండల సభకు యథావిధిగా వివిధ గ్రామాల ఎంపీటీసీలు, అధికారులు హాజరయ్యారు. ఎంపీడీఓ ఉమాదేవి అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్య అతిథి ఎంపీపీ కందుల రేఖగట్టయ్య మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎలాంటి తీర్మాణాలు చేయలేమన్నారు. ఈ మేరకు మండల సభను వాయిదా వేస్తున్నామని ఆమె తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత తిరిగి మండల సభ ఉంటుందని, సభ్యులు సహకరించాలని ఆమె కోరారు.

300వ రోజుకు చేరిన 'ఉచిత అల్పాహారం'



జనగామ రూరల్: లయన్స్ క్లబ్ ఆఫ్ 320ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ఉచిత అల్పాహార కార్యక్రమం శుక్రవారం నాటికి 300వ రోజుకు చేరుకుంది. చంపకిల్స్‌లోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో అల్పాహారం అందజేసి కేక్ కట్ చేసి అందజేశారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత సమ్మయ్య మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా గొప్ప విషయం అన్నారు. కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధి రవీందర్, అధ్యక్షుడు జైన రమేష్, కన్నా పర్వ రాములు, రఘు, శ్రీభాష్యం, ప్రమోద్, మాచర్ల భిక్షపతి, రవి, శ్రీనివాస్‌రావు, మధు పాల్గొన్నారు.